# అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 19 మార్చి 2026


## సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పై రాజు పడం



కేవీ పల్లె మార్చి 18 ప్రభాతవార్త:

సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత పై రాజీ పడం సిమెంట్ కాంక్రీట్ రోడ్లు ఏర్పాటు పనులు నాణ్యత విషయంలో రాజీపడమని డ్రామా పీడీ వెంకటరత్నం స్పష్టం చేశారు ఈ మేరకు బుధవారం గర్నిమిట్ట గ్రామపంచాయతీలో రూ.11.50 లక్షల వ్యయంతో 2009 మీటర్ల పొడవుతో జరుగుతున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్డు పనులను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా పంచాయతీలకు ఉపాధి హామీ పథకం ద్వారా కేటాయించిన అభివృద్ధి పనులను గడువు లోపల పూర్తి చేయాలని ఆయన అన్నారు కార్యక్రమంలో ఎంపీడీవో ఏపీవో పాల్గొన్నారు.

## ప్రజలకు సూపరిపాలన అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం మార్చి 18 ప్రబాతవార్త:

బుధవారం మండలంలోని పడమటి కోన గ్రామం బోరెడ్డిగారి పల్లి లో మంత్రి స్వగృహం నందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించారు. రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉండి,సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి గారు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొంతమంది అధికారులు ప్రజలు దుశ్శాలువ పుష్పగుచ్ఛములతో మంత్రి గారిని సత్కరించినారు.

# సంక్షేమానికి సరికొత్త రూపం

### ప్రతి దివ్యాంగుడు స్వేచ్ఛగా ప్రయాణించే హక్కు: మంత్రి మండిపల్లి





రాయచోటి మార్చి 18 ప్రభాతవార్త

సంక్షేమానికి సరికొత్త రూపం ప్రతి దివ్యాంగుడు స్వేచ్ఛగా ప్రయాణించే హక్కు అని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఆయన ఈరోజు అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని స్థానిక ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో దివ్యాంగశక్తి పథకమును జెండా ఊపి ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ : ముందుగా రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణం – ఆత్మగౌరవ జీవనానికి బలమైన అడుగు అని ఆయన అన్నారు. సమాన అవకాశాలతో ముందుకు సాగే సమాజం నిర్మాణం "దివ్యాంగ శక్తి" – నమ్మకానికి, స్వావలంబనకు, గౌరవానికి ప్రతీకని ఆయన పేర్కొన్నారు. ఈరోజు నుంచి ఏపీలోని దివ్యాంగులకు పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. దివ్యాంగ శక్తి పథకం పై గత డిసెంబర్ లో దివ్యాంగులకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు, ఇటీవల మంత్రివర్గ సమావేశంలో పథకం ఆమోదం పొందడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ శుభ కార్యక్రమానికి నియోజకవర్గంనందలి దివ్యాంగ సోదర,సోదరీమణులు, వచ్చినందుకు వారికి అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాయచోటి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండికోట సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాయచోటి పట్టణ అధ్యక్షులు బోనుమల్ల ఖాదరవల్లి, సంబంధిత అధికారులు,బూత్,యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు, మండల పార్టీ,గ్రామ పార్టీ అధ్యక్షులు, టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉగాది కానుకగా

# దివ్యాంగ శక్తి పథకం

### జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :

ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వం దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలు తెలిపారు. బుధవారం మదనపల్లె ఆర్టీసి బస్టాండు రెండవ డిపోలో దివ్యాంగశక్తి పథకాన్ని వారు ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులతో కలసి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ప్రయాణం చేసి వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగశక్తి అమలులోకి రావడం ద్వారా 40శాతం కంటే ఎక్కువ వైఖల్యం ఉన్న దివ్యాంగులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఆర్డినరి, సిటీ బస్సుల్లో దివ్యాంగులకు ఇకనుంచి ఉచితంగా ప్రయాణం చేయవచ్చునన్నారు. ఇప్పటికే శ్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా అధికమొత్తంలో పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. దివ్యాంగుల జీవితాల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్టీసి రెండవ డిపో మేనేజర్ అమరనాథ్, వెలుగుస్కూల్ సెక్రటరీ ఎం.ఉదయ్‌మోహన్‌రెడ్డి, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మౌళాలి, టిడిపి నాయకులు బాలుస్వామి, పురుషోత్తం, నాగయ్య, జెసిబి మదు, ఎరబల్లి వెంకటరమణారెడ్డి, చల్లనరసింహులు, జీవినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో ఘనంగా అన్నమయ్య జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభం



మదనపల్లెక్రైమ్, మార్చి 18 ప్రభాతవార్త.

అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని బెంగళూరు రోడ్డు, రేస్ కళాశాల మైదానంలో నూతనంగా నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు కలిసి రిబ్బన్ కత్తిరించి కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ అధికారులు కార్యాలయ ప్రవేశం చేశారు. అంతకుముందు సాయుధ పోలీసు దళం (ఏఆర్) నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కార్యాలయంలోని వివిధ విభాగాలు మరియు రికార్డు గదులను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డిఐసి కోయ ప్రవీణ్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతికతతో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. టెక్నాలజీని వాడుకుంటూ నేర నియంత్రణలోనూ, ఫిర్యాదుల పరిష్కారంలోనూ ప్రతి అధికారి అంకితభావంతో పనిచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ పాలనా వికేంద్రీకరణ వల్ల సామాన్య ప్రజలకు సేవలు సులభతరం అవుతాయన్నారు. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం సమన్వయంతో పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పాలనను ప్రజల చెంతకు చేర్చడమే లక్ష్యమన్నారు. మదనపల్లె కేంద్రంగా ఎస్పీ కార్యాలయం రావడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. పోలీస్ శాఖకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు.నేటి నుండి ఎస్పీ కార్యాలయ కార్యకలాపాలు పూర్తి స్థాయిలో మదనపల్లె నుండే సాగుతాయని ఎస్పీ ధీరజ్ కునిబిల్లి తెలిపారు ముఖ్యంగా ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఇకపై ఇక్కడే నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. వెంకటాద్రి, మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, రాయచోటి డిఎస్పీ కృష్ణమోహన్, ఏఆర్ డిఎస్పీ ఏడుకొండలరెడ్డి, వివిధ విభాగాల సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

### గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

# ఆకస్మిక తనిఖీ



పీలేరు మార్చి 18 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కలికిరి మండలంలో కలికిరి పట్టణంలోని వెనకబడిన తరగతుల మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థినిలకు ఇచ్చే పౌష్టిక ఆహా రానికి సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థినీలను ప్రతిరోజు ఇచ్చే మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి మధ్యాహ్నం భోజనం లో పాల్గొన్నారు. అదేవిధంగా వెనకబడిన తర గతుల బాలికల వసతి గ్రహాలు, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని సూచిం చారు. నాణ్యత కలిగిన నిత్యావసరాలు, కూరగాయలు వంటలకు వాడాలని తెలియజేశారు. నాణ్యత లేని నిత్యావ సరాలు ఉపయోగిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. 6 నుండి 10వ తరగతి వరకు ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల పాఠశాలలో 450 మంది విద్యార్థినీలు ఉన్నారు.

**దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం** వార్త 4లో







## అన్నమయ్య జిల్లా పోలీసుల అద్భుత విజయం

### రికార్డు స్థాయిలో 716 సెల్ ఫోన్ల రికవరీ



మదనపల్లెక్రైమ్, మార్చి 18 ప్రభాతవార్త .

సెల్ ఫోన్ పోయిందంటే ఇక రాదు అనే పాత నమ్మకాన్ని చెరిపేస్తూ, అన్నమయ్య జిల్లా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో మరోసారి సంచలనం సృష్టించారు. బుధవారం మదనపల్లిలో నిర్వహించిన 9వ విడత సెల్ ఫోన్ల రికవరీ మేళాలో సుమారు రూ. 1.54 కోట్ల విలువైన 716 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ , జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి లు బాధితులు ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ సామాన్యుడికి ఫోన్ అనేది కేవలం ఒక వస్తువు మాత్రమే కాదని, అది ఎన్నో వ్యక్తిగత జ్ఞాపకాలకు నిలయమన్నారు. కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, బీహార్ వంటి సుదూర ప్రాంతాల నుండి కూడా ఫోన్లను రికవరీ చేయడం పోలీసుల అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. ఇప్పటి వరకు అన్నమయ్య జిల్లాలో మొత్తం 2,953 ఫోన్లను (విలువ రూ. 6.20 కోట్లు) రికవరీ చేసి రాష్ట్రంలోనే జిల్లా పోలీస్ యంత్రాంగం రికార్డు సాధించిందని తెలిపారు. సైబర్ క్రైమ్ సీఐ మహమ్మద్ అలీ, సిబ్బంది ని ఆయన అభినందించారు. ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ ఫోన్ పోగొట్టుకున్న వారు గంటల తరబడి పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. 8688830012 నంబర్‌కు కేవలం హాయ్ అని మెసేజ్ పంపితే, పోలీసులు వెతికి పెడతారన్నారు. ఈ సేవల కోసం ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని, ఇది పూర్తిగా ఉచితమని ఆయన స్పష్టం చేశారు. తమ పోగొట్టుకున్న ఫోన్లను తిరిగి పొందిన బాధితులు పోలీసుల పనితీరుపై ప్రశంసల వర్షం కురిపించారు.



# మౌలిక వసతులపై సీతకన్ను

### మాలమహానాడు నాయకులు అగ్రహం

**పీలేరు మార్చి 18 ప్రభాతవార్త:**
స్థానిక పట్టణంలో గల లక్ష్మీపురం ఎస్సీ కాలనీలో రాజకీయ వర్గ పోరుతో మౌలిక వసతులపై ప్రభుత్వ యంత్రాంగం సీత కన్ను వేసిందని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీపురం ఎస్సీ కాలనీలో110కుటుంబాలు నివసిస్తున్నాయని కాలనీలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా మురుగునీటి కాలువలను పరిశీలించారు అక్కడ నివసిస్తున్న ఎస్సీ కుటుంబాల మధ్య శిథిలావస్థకు చేరుకున్న మురుగునీటి కాలువ దుస్థితికి రాజకీయ వర్గ పోరు కారణమని ఇక్కడ నివసిస్తున్న ఎస్సీ కులానికి చెందిన కుటుంబాల మధ్య శిథిలావస్థలో ఉన్న మురుగునీటి కాలువ నీరు ఇండ్లలోకి రావడం అక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారాల వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని పిచ్చి మొక్కలు పెరగడంతో విష పురుగులు కూడా సంచరిస్తున్నాయని అక్కడ నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న రాజకీయ పార్టీల వర్గపోరుతో మౌలిక వసతుల అభివృద్ధి కుంటుపడుతున్నదని ఎన్నికలవేళ వార్డు మెంబర్లకు, ప్రజా ప్రతినిధులకు ఆ కుటుంబాల ఓట్లు అవసరమవుతున్నది తప్ప మౌలిక వసతుల అభివృద్ధి మాత్రం శూన్యమని గతంలో పలుమార్లు ప్రభుత్వ అధికారులైన పీలేరు పంచాయతీ ఈవో, ఎంపీడీవో, ఈవోపీఆర్డి, సర్పంచులకు,ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించిన మురుగునీటి కాలువల దుస్థితి మారలేదని అసహనం వ్యక్తం చేశారు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



మౌలిక వసతులపై స్థానిక పంచాయతీ ఈ.ఓ. ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి శాఖా పరమైన చర్యలు తీసుకోని మురుగు నీటి కాలువల నిర్మాణం చేపట్టే విధంగా ఆదేశించాలని డిమాండ్ చేశారు .లేనియెడల మాలమహానాడు ఆధ్వర్యంలో అక్కడ నివసిస్తున్న కుటుంబాలతో స్థానిక పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో మాలమహానాడు మండల కార్యదర్శి తుమ్మల రవికుమార్, బాధితులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి నవోదయ, సైనిక్ పరీక్షాఫలితాల్లో విజయదంక మోగించిన బ్లుమింగ్ రోజస్ విద్యార్థి




**రామసముద్రం మార్చి 18 ప్రభాతవార్త:**
నవోదయ, సైనిక్ పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని బ్లుమింగ్ రోజస్ పాఠశాల విద్యార్థి బి. హేమంత్ విజయదంక మోగించాడు.మా పాఠశాల నుంచి హేమంత్ సైనిక్, నవోదయ పరీక్ష ఫలితాల్లో ర్యాంక్ సాధించారని కరస్పాండెంట్ శశికళ, హెచ్ ఎం.ఎస్. ఏకాంబరం తెలిపారు.రెండు పరీక్షలఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించేందుకు కృషిచేసిన పాఠశాల కరస్పాడెంట్, హెచ్ ఎం, పాఠశాల ఉపాధ్యాయులను ప్రజా ప్రతినిధులు, విద్యార్థి తల్లి దండ్రులు అభినందనలు తెలిపారు. విద్యార్థి తల్లి దండ్రులు గంగాధర్, అరుణ మండల కేంద్రంలో బలిజ వీధిలో నివసిస్తున్నారు. వీరు హైస్కూల్ సమీపంలో ఒక చిన్న హోటల్ నిర్వహిస్తున్నారు. విద్యార్థి తండ్రి గంగాధర్ మాట్లాడుతూ మా అబ్బాయి ప్రతి రోజు బాగా చదివి రెండు పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించడం మాకు చాలా సంతోషంగా ఉన్నదని పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మా అబ్బాయి కి ప్రత్యేక క్లాసులు తీసుకుని ర్యాంక్ రావడానికి కారకులు అయ్యారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## డిఐజిని కలిసిన తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు



**మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :**
డిఐజి కోయా ప్రవీణ్‌ను బుధవారం తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు తన అనుచరులతో వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. అన్నమయ్య జిల్లాలో ఎస్‌పి నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయనను కలసి సత్కరించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా ఎస్‌పి ధీరజ్ కునుబిలిని, ఏఎస్‌పి వెంకటాద్రిని కలసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తుమ్మచెట్లపల్లె సురేంద్ర, మహబూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వేలం పాటద్వారా రూ. 34.47లక్షల ఆదాయం



**బోయకొండ(చౌడేపల్లి), మార్చి 17 ప్రభాతవార్త**
శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో వివిధ వనరకులకు నిర్వహించిన వేలం పాటద్వారా రూ. 34.47లక్షల ఆదాయం సమకూరిందని ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం తెలిపారు. బుధవారం కొండపై గల 4వ నరులకు వేలం పాట జరిగింది. కొండపైన క్యాంటీన్, ఐస్‌క్రీమ్‌లు, కూల్ డ్రింక్స్‌లను సంవత్సర కాలంపాటు విక్రయించుకొనే హక్కును సోమశేఖర్ రూ. 24.50లక్షలకు, కొండకింద విక్రయించుకొనే హక్కును హరిబాబు రూ. 7.51లక్షలు, కొండపై పాదరక్షకులు భద్రపరచుకొనే హక్కును సుధాకర్ నాయుడు రూ. 2.46లక్షలు హెచ్చుగా పాడి దక్కించుకొన్నారనీ, తక్కిన వనరులకు సరైన పాట రానందున రద్దు పరచినట్లు ఏకాంబరం వివరించారు. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ శశికుమార్, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది, వేలం పాటదారులు పాల్గొన్నారు.

## చౌడేపల్లిలో ట్రాఫిక్ ఇబ్బందులు పడాల్సిందేనా.?




**చౌడేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త**
నిత్య ప్రయాణీకులతో రద్దీగా వుండే చౌడేపల్లిలో దశాబ్దాల తరబడి ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడాల్సిందేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. తిరుపతి, మదనపల్లి, పలమనేరు వంటి నగరాలు, శక్తిక్షేత్రం బోయకొండకు ప్రధాన ద్వారంగా చౌడేపల్లి వుంది. అయితే కూడలికి మూడు వైపులా దురాక్రమణలు వుండటంతో ప్రయాణీకులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకిరువైపులా దుకాణదారులు ఆక్రమించుకోవడం వల్లనే ఈ పరిస్థితి నెలకొనిందని పలుమార్లు పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రయాణీకులు, స్థానికులు విమర్శిస్తున్నారు. ఆర్‌అండ్‌బి అధికారులు దురాక్రమణలు తొలగించేందుకు మార్కింగ్‌లు వేసినప్పటికీ కార్యరూపం దాల్చలేదనీ, ఇకనైనా పట్టించుకొని చౌడేపల్లిలోని దురాక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## ప్రశాంత వాతావరణ కట్టు దిట్ట భద్రత మధ్య హిందీ పరీక్ష



**రామసముద్రం మార్చి 18 ప్రభాతవార్త:**
రామసముద్రం మండలంలోని జడ్పీ హైస్కూల్, ఏపీ మోడల్ స్కూల్, కస్తూరిభా గాంధీ పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రెండవ రోజు సెకండ్ లాంగ్వేజ్ హిందీ పరీక్ష ప్రశాంతంగా ప్రారంభమైంది. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. కేంద్రాల వద్ద సిబ్బంది విద్యా ర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేసి పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడంతో పరీక్ష సజావుగా కొనసాగు తున్నాయి.

## తంబళ్లపల్లెలో వైభవంగా దివ్యాంగ శక్తి ప్రారంభోత్సవం



**తంబళ్లపల్లె మార్చి 18 ప్రభాతవార్తః**
తంబళ్లపల్లె మండల కేంద్రంలో బుధవారం దివ్యాంగశక్తి కార్యక్రమాన్ని అధికార పార్టీ నాయకులు,అధికారులు వైభవంగా ప్రారంభించారు. ఉదయం ఆర్టీసీ బస్టాండ్ లో మదనపల్లి వన్ డిపో ఆర్టీసీ మేనేజర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని దివ్యాంగులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమాన్ని తాసిల్దార్ శ్రీనివాసులు, డిపో మేనేజర్ రమణారెడ్డి, ఏవో థామస్ రాజాలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న వివంగశక్తి ఇంద్రధనస్సు పథకంతో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చు అన్నారు. నూతనంగా రిజిస్టర్ చేసుకోవాల్సిన దివ్యాంగులు ఆధార్ కార్డు, సిహెచ్ సర్టిఫికెట్, రెండు ఫోటోలతో మదనపల్లి డిపోలో సంప్రదించి కార్డు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ప్రతినిధి బాబ్జి, వీఆర్వోలు నాగరాజు,టిడిపి నాయకులు పురుషోత్తం, నరసింహులు, సోమశేఖర్, సురేంద్ర, రామచంద్ర, రాజశేఖర్,నరేంద్ర నాయుడు, రామాంజులు, ఐసుల కిట్ట,దళితవాడ రెడ్డప్ప, దివ్యాంగులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతను పాటించాలి

### డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటరత్నం



**పీలేరు మార్చి 18 ప్రభాతవార్త:**
సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యతలు పాటించి తీరాలని, ఈ ఈ విషయంలో ఎలాంటి రాజీకి అవకాశం ఉండదని డ్వామా పీడీ వెంకటరత్నం స్పష్టం చేశారు. పీలేరు పట్టణంలోని కోటపల్లి, జీవి చంద్రశేఖర్ రెడ్డి నగర్ ప్రాంతాల్లో జరుగుతున్న సిమెంట్ రోడ్ల నిర్మాణం పనులను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ఉపాధి హామీ పథకం ద్వారా కేటాయించిన అభివృద్ధి పనులను గుత్తేదారులు తమకిచ్చిన గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఎంపీడీవో శివశంకర్, ఏపీవో అశోక్ రెడ్డి, ఏఈ పిఆర్ రామకృష్ణ నాయక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలను పరిశీలించిన ఏడి



**పెద్దమండెం మార్చి 18 ప్రభాతవార్త :**
మండలంలోని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి నిర్వహించబడుతున్న గాలికుంటు వ్యాధి టీకాలను బుధవారం పశుసంవర్ధక శాఖ ఏడి సుమిత్ర పరిశీలించారు ఈమెతో పాటి పశువైద్యాధికారి ఉస్మాన్ పర్యటించి రైతులకు వారి పాడి పశువులకు వేస్తున్న టీకాల గురించి ఆరా తీశరు రైతులు టీకాలు సక్రమంగా వేస్తున్నారని ఆమెకు తెలిపారు అనంతరం పశువులకు పచ్చి గడ్డి మేతను తరగడానికి చాప్ కట్టర్ వినియోగం గురించి రైతులకు అవగాహన కల్పించారు ప్రభుత్వం 50 రాయితీతో చాప్టర్లను రైతులుకి అందిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు అలాగే చాప్టర్ ద్వారా గడ్డిని తరిగి పశువులక మేతగా అందించడం వలన పాల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందన్నారు. అలాగే పశు సంవర్ధక శాఖలో ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ రైతులను రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

## నేడు కడప శిల్పారావంలో ఉగాది ఉత్సవం..

**కడప కార్పొరేషన్ మార్చి 18 ప్రభాతవార్త:**
కడప శిల్పారామంలో ఉగాది ఉత్సవాలు నేడు సాయంత్రం 6 గంటలకు ప్రముఖ చక్రవర్తులు నాగాంజనేయ శర్మ చే శ్రీ పర్వనాబా నామ సంవత్సరం పంచాంగ శ్రవణం ఉంటుందని శిల్పారామం పరిపాలన అధికారి ఎస్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. అనంతరం 6:40 నిమిషాలకు కడప నగరానికి చెందిన ని ష్ప మూవీ నటరాజ్ కళా మండలి వారిచే సాంస్కృత కార్యక్రమాలు నిర్వహి స్తామన్నారు. నేడు జరుగుతున్న ఉగాది ఉత్సవానికి కడప నగర ప్రజల పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఆహ్వానించారు.

## పుట్టెడు శోకంలోనూ పరీక్ష రాసిన విద్యార్థిని



**రామసముద్రం, మార్చి 18ప్రభాతవార్త**
కన్నతండ్రి విగతజీవిగా పడి ఉన్నా.. పుట్టెడు దుఃఖాన్ని దిగమింగుకుని ఓ విద్యార్థిని ధైర్యంగా పరీక్షకు హాజరైన సంఘటన రామసముద్రం మండల కేంద్రంలో స్థానికులను కన్నీరు పెట్టించింది. వివరాల్లోకి వెళితే.

**అనారోగ్యంతో తండ్రి మృతి:**
రామసముద్రం మండలానికి చెందిన శ్రీనివాసులు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. పరిస్థితి విషమించడంతో ఆయన మంగళవారం మృతి చెందారు. ఇంట్లో తండ్రి మరణంతో కుటుంబ సభ్యులంతా కన్నీరుమున్నీరవుతున్నారు.

**కన్నీటిపర్యంతమైనా పరీక్షకే మొగ్గు:**
శ్రీనివాసులు కుమార్తె కోమల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. బుధవారం ఆమెకు చివరి పరీక్ష అయిన కెమిస్ట్రీ (రసాయన శాస్త్రం) జరగాల్సి ఉంది. ఒకవైపు కన్నతండ్రి మరణం.. మరోవైపు భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన పరీక్ష. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కోమల ఎంతో గుండె నిబ్బరాన్ని ప్రదర్శించింది. తండ్రి ఆశయాలను నెరవేర్చడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని భావించి, కన్నీటిపర్యంతమవుతూనే పరీక్షా కేంద్రానికి చేరుకుంది.

**సహ విద్యార్థులు, అధ్యాపకుల సానుభూతి:**
పరీక్షా హాలులో కోమల దీనస్థితిని చూసిన తోటి విద్యార్థులు, అధ్యాపకులు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి మరణించిన విషాదంలోనూ ఆమె చూపిన ధైర్యాన్ని చూసి అందరూ ఆశ్చర్యపోయారు. పరీక్ష ముగిసిన వెంటనే ఆమె హుటాహుటిన ఇంటికి చేరుకుంది.

**ముగిసిన అంత్యక్రియలు:**
కుమార్తె పరీక్ష రాసి ఇంటికి చేరుకున్న అనంతరం, బంధుమిత్రుల సమక్షంలో శ్రీనివాసులు దహన సంస్కారాలు నిర్వహించారు. తండ్రి మరణించినా పరీక్ష రాసిన కోమల పట్ల మండల ప్రజలు సానుభూతి వ్యక్తం చేస్తూ, ఆమె చదువు పట్ల ఉన్న అంకితభావాన్ని అభినందిస్తున్నారు.

## కేసి పుల్లయ్య ఫౌండేషన్ సేవలు మరువలేనివి



**ప్రొద్దుటూరు మార్చి 18 ప్రభాతవార్త**
గత 14 సంవత్సరాల నుండి ప్రొద్దుటూరు చెందిన కేసి పుల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు మరువలేను అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ రాకేష్ లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వాసవీ కాటన్ మర్చంట్స్ కళ్యాణ మండపంలో కె.సి. పుల్లయ్య 14వ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కె.సి. పుల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఉపాధి శిక్షణ ఇవ్వడం ఆనందకరమన్నారు. కె.సి. పుల్లయ్య ఆశయాలని వారు కుటుంబ సభ్యులు కొనసాగించడం అభినందనీయ మన్నారు. ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కాగా జీఎస్టీ కడప డివిజన్ జాయింట్ కమిషనర్ సుమతి మాట్లాడుతూ సమాజానికి తిరిగి ఇవ్వాలనే లక్ష్యంతో కె సి పుల్లయ్య సామాజిక సేవా కార్యక్రమాలు చేప ట్టారని తెలిపారు. ఆర్యవైశ్య సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ రాకేష్ మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన పట్టణానికి సేవ చేయటానికి కె సి పుల్లయ్య ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. కెసి పుల్లయ్య ఫౌండేషన్ నిర్వాహకులు అనిల్ కుమార్ మాట్లాడు తూ కె సి పుల్లయ్య ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు దాదాపు 300 మందికి స్కాలర్షిప్ లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కెసి పుల్లయ్య ఫౌం డేషన్ ఛైర్ పర్సన్ కె. కృష్ణవేణమ్మ, నిర్వాహకులు సుశీల్ కుమార్, నవీన్ కు మార్, సిఈఓ సుధా రాణి, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, సాధు గోపాలకృష్ణ, జింకా సుబ్రహ్మణ్యం, మాజీ టిటిడి బోర్డు మెంబర్ మారుతీ ప్రసాద్, తదిత రులు పాల్గొన్నారు.




## అంపశయ్య పై అమరనాథరెడ్డి

### కాలేయ వ్యాధితో దిన దిన గండం, కర్పూర హారతిలా వైద్య ఖర్చు. ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు



**తంబళ్లపల్లె మార్చి 17 ప్రభాతవార్త :** ఓ మధ్యతరగతి రైతుబిడ్డ కొద్దో గొప్పో చదువుకుని ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆయన పాలిట కాలేయ వ్యాధి కాలయముడై ప్రాణాన్ని కబలిస్తున్న దయనీయ సంఘటన మండలంలో చోటుచేసుకుంది. తంబళ్లపల్లె మండలం కోసువారి పల్లి పంచాయతీ నల్ల తిమ్మిరెడ్డి గారి పల్లెకు చెందిన వెంకటరమణారెడ్డి కుమారుడు అమరనాథరెడ్డిది ఓ మధ్యతరగతి రైతు కుటుంబం. అమరనాథరెడ్డి చదువు ముగించుకుని బెంగళూరులో ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగంలో చేరి తన భార్య పద్మావతి, ఏడేళ్ల చిన్నారితో కె.ఆర్.పురంలో ఓ అద్దె ఇంట్లో సంతోషంగా జీవనం సాగించేవారు. ఈ పచ్చటి సంసారం సాగుతుండగా రెండేళ్ల క్రితం అమరనాథ్ రెడ్డికి ఊపిరితిత్తుల సమస్య ఏర్పడింది. అప్పట్లో కుటుంబ సభ్యులు బెంగళూరు ప్రైవేట్ ఆస్పత్రిలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించారు. ఆరోగ్యం కుదుటపడి యధావిధిగా తన ఉద్యోగ బాధ్యతలు నిర్వహించుకుంటూ కాలం వెలదీస్తుండగా మరో మారు అమర్నాథరెడ్డి పై ప్రకృతి పగబట్టి కాలేయ వ్యాధి రూపంలో దాపురించింది. గత పది రోజులుగా బెంగళూరు లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో సుమారు మూడు లక్షలు ఖర్చు చేసిన ఫలితం లేక బెంగళూరు సెన్ జాన్స్ ఆస్పత్రిలో చికిత్సలకు చేర్చారు. కాలేయం పూర్తిగా దెబ్బ తినడంతో అప్పులు చేసి చికిత్సలు చేయించడంతో డబ్బు కర్పూర హారతిలా కరిగిపోతోంది తప్ప ఆరోగ్యం కుదుటపడలేదు. ప్రస్తుతం అమరనాథరెడ్డిని ఐసీయూలో ఉంచి వారానికి డయాలసిస్ కోసం రెండున్నర నుండి మూడు లక్షల వరకు ఖర్చు చేయాల్సి రావడంతో ఆ కుటుంబం నిర్ఘాంతపోయింది. అమర్నాథ్ రెడ్డి దయనీయ స్థితిని చూసి భార్య పద్మావతి, కుటుంబ సభ్యులు ఆ దేవుని మీద భారం వేసి ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. అమరనాథ్ రెడ్డి లివర్ ఆపరేషన్ కోసం ఇంకా 30 లక్షల వరకు అవసరం ఉంటుందని డాక్టర్లు తెలపడంతో కుటుంబ సభ్యులు దిక్కు తోచని స్థితిలో పడ్డారు. ఎంతోమందికి ప్రాణదానం చేస్తున్న కూటమి ప్రభుత్వం అమరనాథరెడ్డి వైద్యానికి సహకరించాలని తంబళ్లపల్లె మండల టిడిపి నేతలు కోరుకుంటుండగా మనసున్న మారాజులు ఆదుకుంటారేమోనని అమర్నాథ్ రెడ్డి కుటుంబం వేయికళ్ళతో ఎదురుచూస్తోంది.

## ప్రకృతి వ్యవసాయమే శ్రేయోదాయకం



**చౌడేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త**
ప్రకృతి వ్యవసాయమే రైతులకు శ్రేయోదాయకమని పుంగనూరు వ్యవసాయ సంచాలకులు శివకుమార్ అన్నారు. రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా బుధవారం పెద్దకొండామర్రి పంచాయతీ గ్రామాల్లో రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల నేల, నీటి కాలుష్యం తగ్గి రసాయన ఎరువుల ఖర్చు తగ్గుతుందన్నారు. రాబోయే ఖరీఫ్‌లో వర్షపాత నమోదు తక్కువగా వున్నందున భూగర్భ జలాలను వృధా చేయరాదన్నారు. ఇందుకోసం ఆరుతడి పంటలపై మొగ్గు చూపాలని సూచించారు. అనంతరం పంటల యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. మాజీ సర్పంచు పూల చంద్రమౌళి, ప్రకృతి వ్యవసాయం జిల్లా మేనేజర్ శివశంకర్, మండల అధికారి మోహన్‌కుమార్, వ్యవసాయ సహాయకులు జయంతి, నీవన్, రైతులు పాల్గొన్నారు.

## సంకరజాతి దూడల ప్రదర్శన

### పశువులకు ఉచిత టీకాలు



**గాలివీడు, మార్చి 18(ప్రభాతవార్త):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ మరియు జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అరవీడు పంచాయతీ నడింపల్లి గ్రామంలో సంకరజాతి దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 42 దూడలు పాల్గొనగా, ఆరోగ్యంగా పుష్టిగా ఉన్న మూడు దూడలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. పాల్గొన్న ప్రతి దూడ యజమానికి పాలకాను బహుమతితో పాటు మినరల్ బ్లాక్‌లు లివర్ టానిక్‌లు పంపిణీ చేశారు. అలాగే శిబిరంలో భాగంగా 95 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా రాయచోటి ఉపసంచాలకులు డాక్టర్ మాలకొండయ్య మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో అమలవుతున్న వివిధ పథకాల గురించి వివరించారు. పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రాజా తిమ్మారెడ్డి దూడల పోషణ, యాజమాన్య పద్ధతులు, లింగ నిర్ధారిత వీర్యం వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రాయచోటి సమాయ సంచాలకులు డాక్టర్ శివారెడ్డి, స్థానిక పశువైద్యులు డాక్టర్ కె.నాగరాజు, మండల అనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్లు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**లక్కిరెడ్డిపల్లి మార్చి 18 ప్రభాతవార్త**
ఏపీ మోడల్ కళాశాలలో 2026 27 సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వరాల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మార్చిలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఈనెల 18వ తేదీ నుంచి ఏప్రిల్ నెల 30 తేదీ వరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు ఏపీ మోడల్ స్కూల్ నందు అప్పగించాలని ఆయన తెలిపారు. వివరాలు కోసం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను సంప్రదించాలన్నారు.

**NAME CHANGE**
Change of NameKINNERA SREEVANI (OLD NANME) W/O. KINNERA CHANDRAYUDU-DOOR NO 9/10 MALAPALLIK S R PALLI (VILLAGE)LAKKIREDDYPALLI MANDALANNAMAYYA DIST-516257 I CHAN GED MY NAME TO PAGALA SREEVANI (New Name) HENCE FORTH I WILL BE KNOWN AS PAGALA SREEVANI

## సంబేపల్లిలో నేడు సర్వసభ్య సమావేశం

**సంబేపల్లి మార్చి 17 ప్రభాతవార్త**

సంబేపల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో సభా కార్యాలయంలో నేడు బుధవారం మండల అధ్యక్షురాలు ఆవుల నాగశ్రీ లక్ష్మి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సునీల్ కుమార్ తెలిపారు. మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలన్నరు. తమ తమ శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో అధికారులు హాజరు కావాలన్నారు.

## పక్షవాతం పేషెంట్ కు మానవతా 5000 రూపాయలు ఆర్థిక సహాయం



**లక్కిరెడ్డిపల్లి: మార్చి 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చింతకుంట వాండ్లపల్లి గ్రామ నివాసి అయిన షేక్. హుస్సేన్ బాషా వృత్తిరీత్యా డ్రైవర్ గా పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. గత పది సంవత్సరముల నుండి పక్షవాతం రావడం వలన నడవలేని స్థితిలో ఉండి డ్రైవర్ వృత్తి చేయలేకపోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నానని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ వి.వి.రమణరావు గారి దృష్టికి తీసుకురాగా ఆర్థికంగా సహాయం చేస్తామని తెలియజేసినారు. అందులో భాగంగా ఈరోజు మంగళవారం ఉదయం 09.30 గంటల ప్రాంతంలో షేక్. హుస్సేన్ భాషా గారి ఇంటికి వెళ్లి అధ్యక్షుడు టి. ఉమాపతి రెడ్డి మరియు చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం గారి చేతుల మీదుగా రూ.5000 ఆర్థిక సహాయం చేయడమైనది. షేక్ హుస్సేన్ గారు మానవతా సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు టి ఉమాపతి రెడ్డి, చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడు పకీరయ్య, డైరెక్టర్ వి.వి రమణారావు, కృష్ణ చైతన్య రెడ్డి, కన్వీనర్ ఆరె.శివయ్య పాల్గొన్నారు.

## ఎస్.వి. నవోదయ కోచింగ్ సెంటర్ విజయకేతనం



**పీలేరు మార్చి 17 ప్రభాతవార్త:**

202627 విద్యాసంవత్సరానికి నవోదయ పాఠశాలల్లో ప్రవేశానికి గత డిశంబర్ 13న జరిగిన ప్రవేశ పరీక్ష నందు స్థానిక ఎస్.వి నవోదయ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొందిన నలుగురు విద్యార్థులు తీ. దుష్యంత్ చౌదరి. (హెచ్ టి నెంబర్: 1007607), 13. 3 (హెచ్ టి నెంబర్: 1023574) యం. జశ్వంత్ (హెచ్ టి నెంబర్: 1007423) యం.సేతు ప్రణవిలు నవోదయకు ఎంపికైనట్లు కోచింగ్ సెంటర్ నిరాతకులు ప్రమతి మనోరంజి తనాయడు. ఒక ప్రకటనలో తెలియ జేశారు. వీరు సైనిక్ పరిక్షనందు కూడా ఉత్తమ ప్రతిభచూపారన్నారు.

## రాష్ట్రష స్థాయిలో నవోదయ పరీక్షా ఫలితాల్లో విజయభేరి మోగించిన శాంతినికేతన్ విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే**



**కలికిరి, మార్చి 17, ప్రభాతవార్త:**

నవోదయ పరీక్ష ఫలితాల్లో కలికిరి మండల కేంద్రంలో ఉన్న శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. పాఠశాల నుంచి 25 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 25 మంది ఉత్తీర్ణత సాధించి విజయభేరి మోగించినట్లు కరస్పాండెంట్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. 25 మందిలో బి.చరణ్ వందకు వంద మార్కులు సాధించి స్టేట్ మొదటి ర్యాంక్ సాధించగా కె.మోక్షిత్‌రెడ్డి 95 మార్కులు సాధించి స్టేట్ 9వ ర్యాంక్ సాధించారన్నారు. మిగిలిన వారు 80 మార్కులు పైగా సాధించడం జరిగిందన్నారు. స్టేట్ మొదటి ర్యాంక్ సాధించిన చరణ్‌ను పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి అభినందించడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించేందుకు కృషి చేసిన పాఠశాల కరస్పాండెంట్ ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, కళాశాల ప్రిన్సిపల్ శివకుమార్‌ను మండల కేంద్రంలోని పలువురు మేధావులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## రంజాన్ తోఫా ఏమైంది-ముస్లిం నాయకులు

**నిమ్మనపల్లె, మార్చి 17 ప్రభాతవార్త :**



ముస్లింలకు ఇవ్వాల్సిన రంజాన్‌తోఫా ఏమైందని రాష్ట్ర ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు పులి జాఫర్, నియోజకవర్గ ముస్లిం ఐక్యవేదిక ప్రజా ప్రధాన కార్యదర్శి పఠాన్ ముఖారక్ ఖాన్‌లు మంగళవారం నిమ్మనపల్లెలో ప్రశ్నించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2014-2019లో టిడిపి ప్రభుత్వం అందించిన ఈ పథకం ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదన్నారు. ముస్లిం మైనార్టీలపై ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందన్నారు. ఇఫ్తార్ విందులు నిర్వహిస్తే ప్రచారం వస్తుందని భావిస్తూ పేద ముస్లింలకు ఉపయోగపడే రంజాన్ తోఫాను నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బిజెపి ప్రభావంలోకి వెళ్ళి రంజాన్ తోఫా అమలను నిలిపివేశారని ఆరోపించారు. 2014నుంచి 2019వరకు అమలుచేసిన ఈ పథకం 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికే 2026లో రెండవ సారి రంజాన్ పండగ వచ్చినప్పటికి పేద ముస్లింలకు ఇచ్చే పండుగ కానుకను ఇవ్వలేదన్నారు. ఈ రంజాన్ పండగకు అయిన రంజాన్ తోఫాను అందజేసి ముస్లింల పట్ల సముచితంను నిరూపిందచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి

**పీడీవో గంగాదేవి**



**కలికిరి, మార్చి 17, ప్రభాతవార్త:**

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలోని గ్రామాల్లో ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని మర్రికుంటపల్లె పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారిణి వాసనూరి గంగాదేవి పేర్కొన్నారు. మంగళవారం పంచాయతీలోని గ్రామాల్లో తన సిబ్బందితో ఇంటింటికి వెళ్లి ఇంటి పన్నులు వసూలు చేయడం జరిగింది. కలికిరి ఎంపీడీవో భానుమూర్తిరావు డిప్యూటీ ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్‌లు పంచాయతీలలో వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దీంతో ఇప్పటికే మర్రికుంటపల్లె పంచాయతీలో పీడీవో గంగాదేవి, డిజిటల్ అసిస్టెంట్ ఉమామహేశ్వర్ మహిళా పోలీసు సుజాత, వెల్ఫేర్ అసిస్టెంట్ గుణశేఖర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ అశోక్‌కుమార్‌లు ఇంటి పన్నులు 95 శాతం వసూలు చేసి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. మిగతా 5 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని పీడీవో గంగాదేవి, సచివాలయ సిబ్బంది పగలు, రాత్రి తేడా లేకుండా గ్రామాల్లో పర్యటిస్తూ పన్నులు వసూలు చేస్తున్నారు. గజ్జలవాండ్లపల్లెలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ సైతం సిబ్బందికి సహకరిస్తూ ఇంటి పన్నులు వసూలు చేయడంలో అధికారులకు సహకరిస్తున్నారు. ఇప్పటికే ప్రజలు పన్నులు చెల్లిస్తూ పంచాయతీ అభివృద్ధికి తామ సైతం అంటూ పన్నులు చెల్లిస్తున్నారు. మరికొందరు పన్నుల చెల్లింపులో జాప్యం చేస్తుండడంతో ఇంటింటికి వెళ్లి పన్నులు వసూలు చేస్తున్నారు. పన్నులు వసూలు చేయడంలో ప్రత్యేక చొరవ చూపుతున్న పంచాయతీ సిబ్బందిని ఎంపీడీవో భానుమూర్తిరావు, డిప్యూటీ ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్‌లు అభినందించారు.

### కూటమి ప్రభుత్వం గంజాయి,

# మాదకద్రవ్యాలను అరికట్టాలి

**ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్,**



**మైదుకూరు, మార్చి 17, ప్రభాతవార్త:**

యువత చేతుల్లో పుస్తకాలు ఉండాలి కానీ కొందరి చేతుల్లో నేడు విషపు పదార్థాలు, మత్తు మాత్రలు, గంజాయి లాంటివి కనిపిస్తున్నాయని ఇది సమా జం ప్రమాదంలో ఉందనడానికి సంకేతమని డ్రగ్స్, మాదకద్రావ్యాల ప్రభా వంతో యువత భవిష్యత్తును అంధకారం చేసుకొంటున్నారని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్ తెలిపారు. మైదుకూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంశీ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా డి. యం.ఓబులేసు యాదవ్ మా ట్లాడుతూ రోజు రోజుకు రాష్ట్రం లో గంజాయి, డ్రగ్స్ వాడకం పెరుగుతోందని ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకొన్న కూడా యువత బానిస అవు తున్నారన్నారు. దీని వలన కెరీర్ పై దృష్టి పెట్టలేక, తల్లిదండ్రులు, సమాజం దృష్టిలో చులకనగా ఏర్పడి ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారన్నారు. చదు వుతున్న యువత మాదకద్రవ్యలకు బానిస అయ్యి జీవితాలను నాశనం చేసు కొంటున్నారన్నారు. ప్రభుత్వం మాదకద్రవ్యల వాడకంపై కఠినమైన చట్టాలు చేయాలని, ప్రభుత్వం కూడా ప్రభుత్వ యంత్రాంగం తో వాటి వాడకం వలన దుస్ప్రభావలపైన చైతన్యం చేయాలన్నారు. ఆర్ ఎస్ఎఫ్ యువతలో చైతన్యం తెచ్చేందుకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను చైతన్య వంతులను చేసేందుకు సద స్సులు నిర్వహిస్తుందన్నారు. డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా ఆర్ఎస్ఎఫ్ ఈ సదస్సులు నిర్వహిస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గంజాయి అరికట్టడంలో ఘోరంగా విఫలం చెందాయని దాని పర్యావసానమే ప్రధా నమైన రాజకీయ పార్టీల నేతలు ఎంపీలు ఎమ్మెల్యేలు గంజాయి పార్టీలలో దొరకడమే దానికి నిదర్శనం అన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు వంద రోజుల్లో గంజాయి మాదక ద్రవ్యాలను నిర్మూలిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పి రెడ్డి సాయి పాల్గొన్నారు.

## యువత మత్తువైపు వెళ్ళకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలి : శివకుమార్



**పోరుమామిళ్ల రూరల్, మార్చి 17 ప్రభాతవార్త :**

పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో డివైఎఫ్ఐ, ఐద్వా సంఘాల ఆధ్వ ర్యంలో రాష్ట్రంలో డ్రగ్స్,గంజాయి పై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని డ్రగ్స్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని డ్రగ్స్ అంతం దీస్రీ పంతం అని DYFI జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ముడియం చిన్ని,వీరణాల.శివకుమార్ ఐ ద్వాసంఘం జిల్లా కార్యదర్శి షేక్ గౌస్ బేగం తెలిపారు. DYFI జన చైతన్య జీపు జాతా బద్వేలు లో ప్రారంభమై పోరుమామిళ్ళ కు చేరుకుంది. ఈ సందర్భంగా చిన్ని,శివకుమార్,ఐద్వా జిల్లా నాయకురాలు గౌసియా మాట్లాడు తూ యువత మత్తు పదార్థాలకు బానిసై విచక్షణ కోల్పోయి ఉజ్వల భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు అన్నారు. డ్రగ్స్ గంజాయి మాఫియాను అరికట్టా ల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. డ్రగ్స్ గంజాయి మాఫియాను నిర్మూలించాలన్నారు విద్యాసంస్థల వద్ద ట్రాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయా లన్నారు ప్రభుత్వం మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలపై పాఠ్య పుస్తకాలలో ప్రత్యేక పాఠ్యాంశాన్ని చేర్చాలన్నారు అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక మత్తు విముక్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు ఏరియాలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని తద్వారా క్రీడలను ప్రోత్స హించాలని అ న్నారు ప్రధానంగా యువత చెడు మార్గాల వైపు ఉపాధి లేకనే ఎక్కువ ముగ్గు చూపే అవకాశం ఉందని కావున ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఉపాధి కల్పించాలని వారు కోరారు ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కే ఆదిల్ విజయ్ పోరుమామిళ్ల డివైఎఫ్ఐమండల అధ్యక్ష కార్యదర్శులు రత్నం సుందరయ్య కెవిపిఎస్ మండల కార్యదర్శి రవికు మార్ సిఐటియు మండల కార్యదర్శి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు ఐద్వా సంఘము మండల నాయకులు బిబి మేరీ ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి బాటలో కడప నగరం..

**3 నెలలు కడప మేయర్‌గా సంతృప్తి..**



**కడప కార్పొరేషన్ మార్చి 17 ప్రభాతవార్త:**

తాను కడప మేయర్ గా మూడు మాసాల కా లంలో పనులు పూర్తి చేశానని కడప నగరపాలక సంస్థ మేయర్ పాక సురేష్ తెలిపారు. మంగళవా రం కడప కార్పొరేషన్ తన చాంబర్లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ నెహ్రూ పార్కు ను రూ.75 లక్షల సాధారణ నిధులలో రేనోవేషన్ పనులు ప్రా రంభించాము. వైయస్సార్ మెమోరియల్ పార్కులో కంప చెట్లు, పరిసరాలను క్లీనింగ్, స్టేర్ గేజ్ పను లు పూర్తి చేసి సుందరంగా తీర్చిదిద్దం. నేషనల్ హై వే అధికారులతో కలిసి ప్యాచ్ వర్కును పూర్తి చేసి రూ.20 కోట్లతో కొత్త రోడ్డు నిర్మాణ పనులకు టెం డర్లు పించాము. ప్రకాష్ నగర్ లో పెండింగ్ లో ఉన్న పెద్ద కాలువ ను 15వ ఫైనాన్స్ నిధులలో రూ.70 లక్షలతో ఎస్టిమేషన్లు ప్రిపేర్ చేసి టెండర్ల పిలిచామన్నారు. దేవుని కడుపుకు వెళ్లే రోడ్డు మిగి లిన 20 శాతం పనులు కాంట్రాక్టర్ మధ్యలోనే వది లేస్తే రోడ్డు పూర్తి నిర్మాణం కోసం 15వ ఫైనాన్స్ రూ.70 లక్షల శాంక్షన్ చేసి టెండర్ల ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. అలంఖాన్ పల్లె నందు డ్రైనేజీ సమస్య పరిష్కారం కొరకు రూ.కోటి 30లక్షలు శాంక్షన్ చేసి పనులు ప్రారంభించారు, అలాగే రైతు బజార్ ఎర్రముక్కపల్లె ద్వారకా నగర్ నుండి పాత బస్టాండ్ వరకు బుగ్గ వంక అప్రోచ్ రోడ్డును వెం టనే పూర్తి చేయాలని ఇరిగేషన్ అధి కారులకు లెట ర్లు కూడా పంపించి త్వరగా పూర్తి చేయాలని కోర మన్నారు. కడప నగరంలో అన్నమయ్య సర్కిల్ వద్ద అన్నమయ్య విగ్రహ ఏర్పాటుకు కడప నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 10 లక్షలతో నిర్మించా మని అలాగే కాంపౌండ్ వాల్ సంబంధించి ఎస్టిమే షన్లు ప్రిపేర్ చేయాలని స్టాండింగ్ కమిటీలో తీర్మా నించామని చెప్పారు. మాసాపేటలోని గుడి నిర్మా ణానికి కడప నగరపాలక సంస్థ తరపున 49 లక్షల నిధులు కేటాయించారు ఇంకా నిధులు సరిపోవడం లేదని కోరగా నిధులు కేటాయించేందుకు తీర్మానం చేశామన్నారు. శ్రీరామ మహాశోభాయాత్రకు సంబం ధించి అరేంజ్మెంట్స్ లో భాగంగా కడప నగరంలో విద్యుత్ దీపాలంకరణ చేశామని శివాజీ మహారాజ్ శోభయాత్రకు అలాగే దీని ఇస్తమా కార్యక్రమాలకు కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని వైకుంఠ ఏకాదశి నాడు ప్రజలు ఇబ్బంది కలగకుండా దేవుని కడప వద్ద మౌలిక సదుపా యలు కల్పించడం జరిగింది అలాగే నగర పాలక సంస్థ నిధులలో నిర్మించిన టాయిలెట్స్ ను టీటీడీ వారికి అప్పగించామని తెలిపారు.

## ప్రజలు ఇంటి పన్నులు చెల్లించండి

**ఎంపీడీవో ఫణి రాజకుమారి**



**సిద్ధవటం మార్చి 17 ప్రభాతవార్త**

గృహ నివాసులు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పన్ను, కొళాయి పన్నులు తప్ప నిసరిగా చెల్లించాలని ఎంపీడీవో ఫణి రాజకుమారి తెలిపారు మండల కేంద్ర మైన సిద్ధవటం ఎంపీడీవో సభా భవనంలో మంగళవారం సుస్థిరాభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామాల్లో నివాసమున్న గృహ నివాస ప్రజలు ఇంటి పన్నులు, నీటి పన్నులు చెల్లింపు చేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు గ్రామాల్లో సిసి రోడ్ల పనులు, విద్యుత్ దీపా లు ఇతర సౌకర్యాలకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చెల్లింపుచేసి గ్రామాల అభి వృద్ధికి సహకరించాలని ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లించని గృహ నివాస దారులకు త్రాగునీటి కనెక్షన్ తొలగింపు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు మెహతాబ్ యాస్మిన్ రవీంద్ర వర్మ, ఏవో సోమ శేఖర్ రాజు ఉపాధి హామీ ఏపిఓ నరసింహులు పంచాయతీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చింతలను కలిసిన వైసీపీ నాయకులు



**కలికిరి, మార్చి 17, ప్రభాతవార్త:**

పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని మంగళవారం కలికిరి మండలం వైసీపీ ప్రధాన కార్యదర్శి కంభం ద్వారకనాథ్‌రెడ్డి తన అనుచరులతో మాజీఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని కలిశారు. ఈసందర్భంగా కలికిరి మండలంలో వైసీపీ బలోపేతానికి తీసుకుంటున్నచర్యలపై మాజీ ఎమ్మెల్యే చింతలకు కంభం ద్వారకనాథ్‌రెడ్డితో చర్చించడం జరిగింది. వైసీపీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు నిర్వహించి మండలంలో గుట్టపాలెం పంచాయతీ ప్రథమ స్థానంలో నిలిచింది. దీంతో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కంభం ద్వారకనాథ్‌రెడ్డిని అభినందించారు. గ్రామాల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో జరగనున్న స్థానిక ఎన్నికల్లో వైసీపీ విజయభేరిమోగించేలా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గోపాల్, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిష్కరించే బాధ్యతను తీసుకుంటాం



**వాల్మీకిపురం, మార్చి 17 ప్రభాత వార్త**

వాల్మీకిపురం మేజర్ పంచాయతీ పరిధిలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించే బాధ్యతను తాము తీసుకుంటామని సర్పంచి గంగులమ్మ, పంచాయతీ ఈవో రవీంద్రనాథ్ లు అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికుల సమావేశాన్ని ఏర్పాటు చేసి దాదాపు 40 మంది కార్మికులకు తొమ్మిది నెలలకు సంబంధించిన నూనె, సోపులు తదితర నిత్యవసర సరుకులను ఒకే సారి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మేజర్ పంచాయతీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడం తమ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి కేశవరెడ్డి, పంచాయతీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## వడదెబ్బ పట్ల విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలి



**వాల్మీకిపురం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:**

వేసవి కాలం దృష్ట్యా ఎండలు మండుతున్నాయని, ఈ నేపథ్యంలో సహజంగా వచ్చే వడదెబ్బ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యవిద్యాధికారి మహమ్మద్రఫి అన్నారు. మంగళవారం మండలంలోని చింతపర్తి విద్యాజ్యోతి పాఠశాలలో వడదెబ్బపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. అంతకు మునుపు వైద్యసిబ్బంది చింతపర్తి పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి మహమ్మద్ రఫి మాట్లాడుతూ ఎండల నేపథ్యంలో మధ్యాహ్నం వేళ పిల్లలు ఎవ్వరూ బయట తిరగకూడదని, ఇండ్లలోనే ఉంటూ చదువుకోవడం, పనులు చేసుకోవడం చూసుకోవాలన్నారు. ఇక బయటకు వచ్చి క్రీడలు ఆడటం తదిర పనులు కూడ చేయకూడదని హెచ్చరించారు. ఒక వేళ వడదెబ్బ తగిలినట్లు గుర్తిస్తే జ్వరం, తలనొప్పి, నీరసం, కళ్ళు తిరుగట, విరోచనాలు, వాంతులు, నోరు ఆరిపోవుట, అపస్మారకస్థితిలోకి వెళ్లడం తదితర లక్షణాలు ఉంటాయని, ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది హృదఈశ్వరీ, వలిసాహెబ్, ఉపాధ్యాయులు, ఆశాకార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 100 కుటుంబాలు టిడిపిలో చేరిక

**ఎమ్మెల్యే మాధవి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి..**

**కడప కార్పొరేషన్ మార్చి 18 ప్రభాతవార్త:**

కడప నగరంలోని 13వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ రామ లక్ష్మణ్ రెడ్డి తో పాటు 100 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వీరికి పార్టీ కండువా వేసి ప్రభు త్వ విప్, ఎమ్మెల్యే మాధవి, టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైసిపి నుంచి వలసలు మొదలయ్యాయని పేర్కొ న్నారు. నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని తెలిపారు. నగర పాలక సంస్థల్లో ఈసారి టిడిపి పాగా వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ చేతిలో పాలకవర్గమున్న నగరంలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, శివ కోటిరెడ్డి, నాగేంద్ర, సూ ర్యనారాయణ రావు, సుదర్శన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, బండి ప్రసాద్, రాంప్రసాద్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, నాయకులు లోమ డ చంద్రమోహన్ రెడ్డి, మదన మోహన్ రెడ్డి, నాగన్న, కార్యకర్తలు, అభిమా నులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# వివాహిత ఆత్మహత్య



**మదనపల్లెక్రైమ్, మార్చి 18 ప్రభాతవార్త**

భర్తతో దూరంగా ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ జీవనం చేస్తున్న వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన బుధవారం మదనపల్లె పట్టణంలో వెలుగు చూసింది. రెండో పట్టణ పోలీసుల కథనం మేరకు.. మదనపల్లె మండలం బసినికొండ కు చెందిన తేజ కారు డ్రైవర్ గా పనిచేసేవాడు. వాల్మీకిపురం మండలం, చింతపర్తికి చెందిన లేట్ చంద్రయ్య, రమణమ్మ దంపతుల కుమార్తె స్వాతి (29) ని ఎనిమిదేళ్ల క్రితం పెళ్లిచేసుకున్నాడు. వీరికి పిల్లలు లేరు. కాగా ఐదేళ్లక్రితం భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడడంతో గొడవలు పడి విడిపోయారు. అప్పటినుండి స్వాతీ మదనపల్లె పట్టణంలోని కమ్మగడ్డవీధి లోని చైతన్య సర్వీసస్ సొసైటీ లో రిసెప్షనిస్ట్ గా పని చేస్తూ అక్కడే ఉంటోంది. భార్యభర్తలిద్దరు కోర్టులో కేసులు వేసుకుని వాయిదాలకు తిరుగుతూ గొడవలు పడుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఏమి జరిగిందో ఏమో స్వాతి మంగళవారం రాత్రి తాను ఉంటున్న చైతన్య సర్వీసస్ సొసైటీ బిల్డింగ్ లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఉదయాన్నే సిబ్బంది గుర్తించి పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. స్వాతి కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని రోదిస్తుండగా అదే సమయంలో భర్త తేజ సైతం సమాచారం అందుకుని అక్కడికి వెళ్లాడు. దీంతో ఆగ్రహించిన మృతురాలి బంధువులు మా బిడ్డ మరణానికి నువ్వే కారణమంటూ తేజపై దాడి చేసి చితకబాదారు. పోలీసులు అడ్డుకుని తేజ అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ మహ్మద్ రఫీ తెలిపారు.

# రంజాన్ తోఫా పంపిణీ చేసిన నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ



**మదనపల్లెక్రైమ్, మార్చి 18 ప్రభాతవార్త .**

పట్టణంలోని కోళ్లబైలు వైయస్సార్ కాలనీలో నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ముస్లిం సోదరులకు ఖిరంజాన్ తోఫాఖి కానుకలను పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షురాలు పద్మావతమ్మ, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి కృష్ణ పూజితలు పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా పేదలకు అండగా నిలవడమే తమ సంస్థ ధ్యేయమని పేర్కొన్నారు. పవిత్ర రంజాన్, ఉగాది పండుగలను ప్రజలంతా సుఖసంతోషాలతో, సోదరభావంతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు అండగా నిలిచిన సొసైటీ నిర్వాహకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధిలో శ్రామికులకు పనులు కల్పించాలి



**దువ్వూరు, మార్చి 18, ప్రభాతవార్త:**

ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా శ్రామికులకు పని కల్పించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ అదనపు పథ సంచాలకులు రామలింగేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సామాజిక తనిఖీ బహిరంగ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామికులకు పని కల్పిస్తూ రైతులకు అవసరమైన పనులు చేయాలన్నారు. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన పని దినాలను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. 202425 ఆర్థిక సంవత్సరంలో సుమారు 8 కోట్ల 48 లక్షల రూపాయలు ఖర్చు చేశారని ఇందులో పంచాయతీరాజ్‌కు సంబంధించిన సిమెంట్ రోడ్డు, మిగతా పనులు ఉన్నాయని అలాగే శ్రామికులకు పనులు కల్పించారని పేర్కొన్నారు. ఈ పనుల్లో కొద్ధమేర అవకతవకలు జరిగినట్లు గుర్తించారని వాటికి సంబంధించిన డబ్బులను కూడా రికవరీ చేశారన్నారు. సుమారు 6వేల రూపాయలు వసూలు చేశామన్నారు. రైతులు సాగు చేసిన రోజా మొక్కల పెంపకానికి సంబంధించిన పనుల్లో ఎక్కువగా క్షేత్రస్థాయిలో మొక్కలు చనిపోవడం జరిగిందని గుర్తించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన రైతులు తిరిగి నాటుకోవాలని సూచించారు. సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావచ్చు అన్నారు. మండలంలో 23 గ్రామ పంచాయతీల్లో చిన్న చిన్న ఆవక తవకలు బయట పడ్డాయని వాటిని వెంటనే సరిదిద్దుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి, డివిఒ జుబేదా బేగం, మధు, హెచ్ ఆర్పి మీరావల్లి, సిబ్బంది, సామాజిక తనిఖీ బృందం, ప్రజలు పాల్గొన్నారు.




# దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి





పీలేరులో సమావేశంలోమాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి, బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే తహసిల్దార్

**పీలేరు మార్చి 18 ప్రభాతవార్త:**

దివ్యాంగుల ప్రయాణాన్ని సులభతరం చేస్తూ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం పీలేరు ఆర్టీసీ బస్టాండులో దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్ర మానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని అన్నారు. గత ఏడాది ఆగస్టు నుంచి మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కల్పిం చిందని చెప్పారు. అలాగే ఖిదివ్యాంగ శక్తిఖి పథకం ద్వారా దివ్యాంగులకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కలిగిస్తోందని అన్నారు. మదనపల్లి జిల్లా చేస్తామన్న హామీని నిలబెట్టుకోవడంతో పాటు పీలేరు ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా చేయడం జరిగిందన్నారు. త్వరలో పీలేరు మునిసిపాలిటీ కూడా కానుందని తెలియజేశారు. పీలేరు పట్టణ ప్రజల తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ. 2000 కోట్ల ఖర్చుతో గండికోట, వెలిగల్లు ప్రాజెక్టుల నుంచి పీలేరు నియోజకవర్గంలోని గుర్రంకొండకు నీటి ని తీసుకువచ్చి, అక్కడి నుంచి పైప్లైన్ ద్వారా పీలేరు నియోజక వర్గంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ త్రాగునీరు అందించడం లక్ష్యంగా పనులు చేపట్టినట్లు చెప్పారు. పీలేరు పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణా ళికలను ఒక్కొక్కటిగా చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దివ్యాంగ శక్తి పథకంలో భాగంగా బస్సు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘ నాయకులు రమణ, రామ్మోహన్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, వెంకటేష్, ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్ఎండి రోషన్, ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తి, సింగల్ విండో ప్రెసిడెంట్ రెడ్డి అప్ప రెడ్డి, కూటమి నాయకులు కోటపల్లి బాబు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మీకర, డాక్టర్ మల్లెల రెడ్డి బాష, నిరంజన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మహమ్మద్ పీర్, షౌకత్ అలీ, మహిళ నాయకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ప్రత్యేక అధికారి బాధ్యతలు స్వీకరణ



**మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :**

మున్సి పల్ ప్రత్యేక అధికారిగా జిల్లా ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ మదుసూదన్‌రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. మున్సి పల్ కౌన్సి ల్ పదవీకాలం మంగళవారంతో ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రత్యేక అధికారి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మున్సి పాటిలో పరిధిలో ప్రజలు పొందుతున్న సేవలను మరింత మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానంగా తాగునీటిసరఫరా, పారిశుద్ధ్యం, కాలువల శుభ్రత, వీధి దీపాలు, చెత్తనిర్వహణ, మౌళిక సేవలలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక దృష్టి తీసుకోవడం జరుగుతుం దన్నారు. ప్రజలు విన్నవించే సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, మున్సి పల్ కమీషనర్ ప్రమీల ప్రత్యేక అధికారిని అభినందించారు.

## ప్రశాంతగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

**రామసముద్రం మార్చి 18 ప్రభాతవార్త**

రామసముద్రం మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం కెమిస్ట్రీ చివరి పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని 76 మందిలో 75 మంది హాజరై ఒకరు గైర్హాజరయ్యారని ప్రిన్సిపాల్ చిట్టి బాబు తెలిపారు. పరీక్ష కేంద్రాలు వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సురేంద్ర యాదవ్ 144 సెక్షన్ అమలు చేసి బందోబస్త్ ఏర్పాటు చేశారు.

## ఇస్తిమా జరుపుకునేందుకు అనుమతి ఇవ్వండి

### జిల్లా కలెక్టర్ ముస్లిం మతపెద్దలు వినతి



**మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త**

జిల్లాలోని పీలేరు నియోజక వర్గం వాల్మీకిపురం మండలం టెక్కలకోన, తాటిగుంటపల్లె వద్ద ఉన్న హెచ్ ఎన్ఎస్ కెనాల్ వద్ద ఉన్న ఏపిఐఐసి భూమిలో ఇస్తిమా జరుపుకునేందుకు అనుమతి ఇవ్వా లంటూ ముస్లిం మతపెద్దలు బుధ్ధ వారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి కూడా ఇస్తిమా జరుపుకునేందుకు సిపారసు లేఖ అందజేశారన్నారు. కలికిరి సమీపంలో ఉన్న ఈ ప్రభుత్వ భూమిలో ఏప్రిల్ 14నుంచి 16వరకు ఇస్తిమా జరుపుకు నేందుకు అనుమతి ఇవ్వాలని ముస్లిం మతపెద్దలు విన్నవించారు. ఈకార్యక్ర మంలో ముస్లిం మతపెద్దలు సనావుల్లా, అఫ్రోజ్‌బాషా, ఖాదర్‌బాషా, చికెన్ అన్వర్, కలందర్, మస్తాన్, అబ్దుల్ ఖాదర్‌లు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలపై అప్రమత్తం ఉండాలి



**తంబళ్లపల్లె మార్చి 18 ప్రభాతవార్త :**

యువకులు అసాంఘిక కార్యక్రమాలపై అప్రమత్తంగా ఉండాలని తంబళ్లపల్లె ఎస్సై టి అనిల్ కుమార్ హెచ్చరించారు. బుధవారం సాయంత్రం పరసతోపు పంచాయతీ ఏటిగడ్డ పల్లెలో ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జూదాలు, కోడి పందాలు నిర్వహిస్తే సహించేది లేదని గంజాయి వాడకం ఆరోగ్యానికి హానికరమని అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ లేని ప్రయాణం, చిన్నారుల చేతికి వాహనాలు ఇవ్వరాదని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే తమ దృష్టికి వేస్తే వెంటనే పరిష్కారానికి ముందు ఉంటామన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఉగాది పండుగ పురస్కరించుకుని మీడియా సభ్యులకు బట్టలు పంపిణీ



**పీలేరు మార్చి 18 ప్రభాతవార్త:**

ఉగాది, రంజాన్, శ్రీరామనవమి పండుగల పర్వదినాలను పురస్కరించుకుని తిరుపతి జిల్లా, భాకరాపేటకు చెందిన మాజీ సింగల్ విండో వైస్ ప్రెసిడెంట్, గౌసియా మస్జీద్ ముతువల్లీ షేక్ షాజహాన్ బాష మీడియా సభ్యులకు బట్టలు పంపిణీ చేశారు. స్థానిక రోడ్లు, భవనాలు అతిథి గృహంలో బుధవారం ఆయన పీలేరుకు చెందిన మీడియా సభ్యులను ఆహ్వానించి వారికి బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షాజహాన్ బాష మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి, రాజకీయ పార్టీలకు మధ్య వారధిలా పనిచేస్తూ సమాచారాన్ని అందించే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులకు తగిన గుర్తింపు కరువౌతోందని, వారిని ఎవరూ పట్టించుకోవడంలేదని అన్నారు. తమ ఆదాయంలోంచి కొంత మొత్తాన్ని తీసి సమాజంలోని కొందరికైనా దానధర్మా లు చేయాలన్న ప్రవక్త సూక్తులను తాను అనుసరిస్తున్నానని చెప్పారు. అందుకోసం ప్రతి సంవత్సరం పండుగలను పురస్కరించుకొని కులమతాలకు అతీతంగా తనకు చేతనైనంత సాయం అందిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉగాది, రంజాన్ పండుగలు ఒక్కరోజు తేడాతో వచ్చాయని, ఈ సందర్భంగా పీలేరు పట్టణంలోని మీడియా సభ్యులకు తన వంతు గౌరవాన్ని అందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీడియా సభ్యులతో పాటు మైనార్టీ నాయకులు, కల్లూరు మాజీ సర్పంచ్ షబానా కరిముల్లా, మండల ఉపాధ్యక్షులు మోదిన్ బాష, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేరు ప్రాజెక్ట్ మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తాం

### ఎఫ్‌డిఓ నరేంద్రబాబు



**తంబళ్లపల్లె మార్చి 18 ప్రభాతవార్తః**

తంబళ్లపల్లె మండలంలోని పెద్దేరు ప్రాజెక్టు మత్స్యకారుల కుటుంబాల అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ నరేంద్రబాబు హామీ ఇచ్చారు. బుధవారం పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాల శివకుమార్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు సమీపంలోని గంగిరెడ్డిపల్లి శ్రీ మద్దెమ్మ ఆలయంలో మత్స్యకారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మత్స్యకారులు ప్రాజెక్టులో చేప పిల్లలు వదలాలని,ప్రభుత్వం నుండి చేపల వలలు, మినీ బోట్లు, లైఫ్ జాకెట్లు, బ్యాగులు, ద్విచక్ర వాహనాలు, మార్కెటింగ్,బీమా సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సభ్యత్వం కలిగిన మత్స్యకారులు ప్రాజెక్టు చేపల వేట డిపాజిట్ సొమ్ము వెంటనే చెల్లించాలని సూచించారు. అదేవిధంగా పెద్దేరు ప్రాజెక్టు పరిధిలోని 23 కులాల మత్స్యకారులు సభ్యత్వం చేసుకోవడానికి సహకరిస్తానని చెప్పారు. పెద్దేరు ప్రాజెక్టు లో చేపల వేటతో జీవనం సాగిస్తున్న మత్స్యకారుల సమస్యలు తన దృష్టికి తెస్తే ఉన్నతాధికారులతోపాటు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని చైర్మన్ కొటాల శివకుమార్ మత్స్యకారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో విలేజ్ ఫిషరీస్ అనలిస్ట్ అనితా సాయి, మత్స్యకారులు పాల్గొన్నారు.

## బాలినాయునిపల్లెలో శ్రీచౌడేశ్వరీ జ్యోతి ఉత్సవాలు

**నిమ్మనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :**

నిమ్మనపల్లె మండల వెంగంవారిపల్లె పంచాయితీ బాలినాయునిపల్లెలో చౌడేశ్వరి దేవాలయంలో ఉగాది పండగ సందర్భంగా ఈనెల 20, 21 తేదీల్లో ఘనంగా ఉత్సవాలు జరగనున్నట్లు తొగటవీర క్షత్రియ సంఘం నాయకులు తెలిపారు. ఈనెల 20వ తేది మద్యాహ్నం 2గంటల నుంచి జ్యోతులు తయారు చేయుదురు. రాత్రి 7గంటల నుంచి అమ్మవారికి సింహవాహన ప్రభతో పుష్పపల్లకిలో రంగు రంగుల విద్యుత్‌దీపాల అలంకరణతో దేదివ్యమానంగా ప్రకాశిస్తూ అలంకరించి మంగలవాయిద్యాలు, కీలుగుర్రాలతో పిల్లనగ్రోవి, బాణసంచాలతో కార్యక్రమాలు జరగనున్నట్లు, 21న ఉట్లు తిరుణాల జరగనున్నట్లు ఆసంఘ నాయకులు తెలిపారు.
















